# ఓ.యం.ఆర్. పత్రాన్ని పూర్తి చేయాటానికి అభ్యర్ధి పాటించవలసిన నియమ నిబంధనలు

పరీక్షా కాలము నందు జవాబులు గుర్తించటానికి అభ్యర్ధికి ఓ.యం.ఆర్. పత్రం ఇవ్వబడుతుంది. క్రింది సమూనా పత్రాన్ని పరిశీలించండి.




1. **అభ్యర్ధి క్రమ సంఖ్య వ్రాయుట గురించి:**
ప్రతి విద్యార్థికి ఏడు అంకెలు గల ప్రత్యేక క్రమసంఖ్యను ఇవ్వటం జరుగుతుంది. ఉదాహరణకు విద్యార్థికి ఇచ్చిన క్రమ సంఖ్య 2018190 అయితే ప్రక్కన ఇవ్వబడిన విధంగా క్రమ సంఖ్యను బబ్లింగ్ చేయాలి.

2. **ప్రశ్నకు జవాబును ఎలాగుర్తించాలి:**

ఉదాహరణకు మూడవ ప్రశ్నకు ఇచ్చి జవాబులు A B C D గా ఉన్నప్పుడు C అనునది సరియైనదిగా భావించినట్లైన క్రింది విధంగా గుర్తించాలి.

3 (A) (B) ● (D)

3. ఒకసారి బబ్లింగ్ చేసిన జవాబును మార్చడం కుదరదు. ఆన్‌లైన్లో దరఖాస్తులు పూర్తిచేయుటకు చివరితేది :

**30-11-2018.**

ఒకసారి పరీక్ష వ్రాసిన విద్యార్థులు రెండవసారి పరీక్షవ్రాయుటకు ఎట్టి పరిస్థితులలో అనుమతించబడరు.

**నవోదయ విద్యాలయ సమితి**

మానవ వనరుల మంత్రిత్వశాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తిగల సంస్థ పాఠశాల విద్య మరియు సాక్షరతా విభాగము, భారత ప్రభుత్వము

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ ప్రరీక్ష-2019

దేశ వ్యాప్తముగా 626 జిల్లాలలో విస్తరించిన నాణ్యమైన విద్యనుఅందించే సహవిద్య, ఆవాసీయ పాఠశాలలైన జవహర్ నవోదయ విద్యాలయాలలో 2019-20 విద్యా సంవత్సరానికై 6వ తరగతిలో ప్రవేశానికై ప్రకటన జారీ చేయడమైనది.

- నిర్ణీత ఎంపిక పరీక్షకు హాజరు అవుతున్న అభ్యర్ధి తాను ప్రవేశము కోరే జవహర్ నవోదయ విద్యాలయ గల జిల్లాలో ప్రభుత్వ/ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరములో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 75% గ్రామీణ ప్రాంతపు సీట్లు కేటాయింపుకు సంబంధించిన రిజర్వేషన్ పొందాలంటే, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో 3,4,5, తరగతులు చదవడము అవశ్యము.
- అభ్యర్ధి 01-05-2006 మరియు 30-04-2010 మధ్య (రెండు దినములు కలుపుకొని) జన్మించిన వారై ఉండాలి.
- అభ్యర్ధి ప్రభుత్వ/ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3 మరియు 4 తరగతులు చదివి ఉండాలి మరియు ఉత్తీర్ణులై ఉండాలి.
- అభ్యర్ధి ప్రస్తుతము ప్రభుత్వ/ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5వ తరగతి చదువుతూ ఉండాలి.
- అభ్యర్ధి ప్రతి తరగతిలో పూర్తి విద్యా సంవత్సరము చదివి ఉండాలి. ఏజిల్లా నుండి ప్రవేశము కోరుతున్నారో అదే జిల్లాలో 5వ తరగతి పూర్తి విద్యా సంవత్సరము చదివి ఉండాలి.

**లభించు సదుపాయములు:**

- బాలబాలికలకు ప్రత్యేక వసతి గృహములు
- అర్హులైన మరియు అనుభవజ్ఞులైన సిబ్బంది. కంప్యూటర్ ద్వారా డిజిటల్ తరగతులు
- సమగ్ర వ్యక్తిత్వ వికాసానికై సహ విద్యా కార్యక్రమములు, ఆటలు మరియు క్రీడలు, యోగాశిక్షణ నిత్యకృత్యము చేయడం.
- వసతి, భోజనము, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, స్టేషనరీ ఉచితముగా ఇవ్వబడును.
- అంతర్జాల సౌకర్యం.

**నామమాత్రపు రుసుము చెల్లింపు**

తొమ్మిది నుండి పన్నెండు తరగతుల విద్యార్ధులనుండి నెలకు 600 చొప్పున రుసుము స్వీకరించబడును. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు మాత్రము నెలకు రూ. 1500 చెల్లించాల్సి ఉంటుంది. అయితే షెడ్యూల్ కులాలు/ షెడ్యూల్ తెగలు, బాలికలు, దివ్యాంగులు మరియు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుండి వచ్చే పిల్లలకు ఈ ఫీజు నుండి మినహాయింపు కలదు.

**ఎంపిక పరీక్ష స్వభావము**

50% మేధా శక్తి, 25% గణితము, 25% భాషాజ్ఞానమునకు చెందిన 100 మార్కులు గల రెండు గంటల నిడివి గల లక్ష్యాత్మక (లఘు జవాబుల రకము), పరీక్ష జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 19 భారతీయ భాషలలో ఉంటుంది. వివరాలకు www.navodaya.gov.in వెబ్ సైట్ ని చూడండి.

**దరఖాస్తు చేయుట ఎలా?**

- అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ లో తమ పేర్లను నమోదుచేసుకోవాలి. ఇందు కోసం ఎటువంటి రుసుము చెల్లించవలసిన పనిలేదు. దరఖాస్తు నమోదు ప్రక్రియకు ల్యాప్ టాప్, మొబైల్స్, టాబ్లెట్స్ ద్వారా లాగిన్ అవ్వచ్చు. అర్హత కలిగిన విద్యార్ధులు నమోదు ప్రక్రియ కు క్రింది పత్రాలను జత పరచవలెను.
- ఐదవ తరగతి చదువుచున్న విద్యార్ధి/ విద్యార్ధిని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడిచే స్టడీ సర్టిఫికేట్ ను ధృవీకరింపజేసి ఆపత్రాన్ని జత చేయాలి.
  - అభ్యర్ధుల ఫోటోలను స్కాన్ చేయాలి.
  - అభ్యర్ధుల తండ్రి లేక సంరక్షుని సంతకాన్ని జత చేయాలి. జతపరచవలసిన పత్రముల పరిమాణం, 10-100 kbల మధ్యలో ఉండాలి.

**2019లో జరుగు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయు విద్యార్ధులకు సూచనలు:**

- ప్రవేశ పరీక్ష నమోదు ప్రక్రియ ఆన్ లైన్ లో చాలా సులభతరం చేయబడినది.
- అభ్యర్ధులు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియకు (www.navodaya.gov.in) వెబ్‌సైట్ ను దర్శించండి.
- దరఖాస్తులు పూర్తి చేయబోయే ముందు ప్రకటనలో ఇచ్చిన అన్ని అంశాలను గమనించాలి.
- ఆధార్ నంబర్‌తో లింక్ కాబడిన మొబైల్ నంబరు మాత్రమే నమోదు ప్రక్రియకు అనుమతించబడును.
- ప్రవేశపరీక్ష నమోదు ప్రక్రియ రెండు దశల్లో జరుగును.
  1. అభ్యర్థి పేరు, మొబైల్ నంబరు నమోదు చేయాలి.
  2. అభ్యర్ధుల వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయాలి.
- నమోదు కాబడిన అభ్యర్ధుల చరవాణికి ఎస్.ఎమ్.ఎస్. ద్వారా తదుపరి వివరాలు పంపించబడును.
- అభ్యర్ధి చేత నమోదు చేయబడిన పూర్తి సమాచారం (డేటా) అభ్యర్ధి రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు ఫైనల్ సబ్ మిట్ చేసే వరకు ఉంచబడును.
- అభ్యర్ధి ఏ పాఠశాలలో 5వ తరగతి చదువుచున్నాడో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపాల్ చేత సర్టిఫై చేయబడిన ధృవీకరణపత్రాన్ని మరియు అభ్యర్ధి ఫోటోను, విద్యార్ధి సంతకాన్ని తండ్రి సంతకం చేసిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- అభ్యర్ధులు ఒకసారి అప్ లోడ్ చేసిన వివరాలు నమోదు జరిగిన తరువాత తదుపరి ఉత్తర ప్రత్యుత్తర నిమిత్తం ప్రింట్ అవుట్ తీసుకొనవలెను.
- ఆడ్మిట్ కార్డుల కొరకు 2019 మార్చి నెల నుండి నమోదు కాబడిన పోర్టల్ నుండి డౌన్‌లోడు చేసుకొనవచ్చును.

జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష -2019

**దరఖాస్తు పారము**

**దరఖాస్తులు చేరవలసిన చివరి తేది: 30-11-2018**

| విద్యార్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించాలి |
|---|

క్రింద ఇవ్వబడిన సమాచారము సరియైనదని ధృవీకరిస్తూ _____________ (విద్యార్థి పేరు) ఎవరైతే 5వ తరగతి __________(పాఠశాల) చదువుచున్నారు మరియు జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష -2019 దరఖాస్తు చేయుటకు ఆసక్తి కలిగియున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1). అభ్యర్థి పేరు (విడి అక్షరాలలో) | | | |
| 2). తండ్రి పేరు (విడి అక్షరాలలో) | | | |
| 3). తల్లి పేరు (విడి అక్షరాలలో) | | | |
| 4). సంరక్షకుడు పేరు (విడి అక్షరాలలో) మరియు అభ్యర్థి తో గల సంబంధం | | | |
| 5). పుట్టిన తేది అంకెలలో: తేది / నెల / సంవత్సరము | అక్షరాలలో ______________________ | | |
| (√)గుర్తును సంబంధించిన గడిలో వేయాలి ఎ) బాలుడు / బాలిక / ట్రాన్స్ జెండర్ | (బి) వర్గము : జనరల్ / ఎస్.సి / ఎస్.టి / ఒ.బి.సి<br>(సి) ప్రాంతము : గ్రామీణ / పట్టణ<br>(డి) విభిన్న సమర్థులు : శారీరక వైకల్యం / అంధత్వం / చెవుడు | | |
| 6). పుట్టుమచ్చల వివరములు: | ______________________ | | |
| 7).ప్రస్తుత చిరునామా | ______________________<br>మొబైల్ ____________ ఈ మెయిల్ ________ | | |
| 8) జాతీయత : | మతము : | | |
| పరీక్ష మాధ్యమము : సమాచార పట్టికలో ఇచ్చిన ఏదో ఒక భాషను ఎంచుకొనవలెను. | | | |
| వివరములు: | 3 వ తరగతి | 4 వ తరగతి | 5 వ తరగతి |
| పాఠశాల పేరు : (3,4, తరగతులు చదివిన 5వ తరగతి చదువుచున్న) | | | |
| పాఠశాల గల ప్రాంతం (గ్రామం/పట్టణం) | | | |
| తరగతి లో చేరిన నెల, సంవత్సరం | | | |
| తరగతి లో పాసైన నెల, సంవత్సరం | | | |
| పాఠశాల గల మండలం పేరు | | | |
| జిల్లా పేరు | | | |
| రాష్ట్రం పేరు | | | |

ఎప్పుడైతే జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంతంలో 3,4,5 తరగతుల యొక్క విద్యా సంవత్సరాలలో చదువుతారో అప్పుడే గ్రామీణ ప్రాంతము వారుగా గుర్తింప బడుతారు. పట్టణ ప్రాంతానికి చెందిన పాఠశాలలో ఒక్కరోజు చదివిన పట్టణ ప్రాంత అభ్యర్థి గానే గుర్తింపబడుతారు. నేను ఇచ్చిన సమాచారము తప్పు ఐతే ఏ దశలో నైనా మా అబ్బాయి/అమ్మాయి నవోదయ ప్రవేశాన్ని ఉపసంహరించుకొనుటకు సమ్మతించుచున్నాను.

| విద్యార్థి సంతకం : | తల్లి/తండ్రి/సంరక్షకుని సంతకం : |
|---|---|
| | |

<u>నేను ఇందుమూలంగా ధృవీకరించునదేది ఏమనగా మా అబ్బాయి/ అమ్మాయి చదివిన/ చదువుచున్న పాఠశాల ప్రభుత్వం గుర్తింపు పొందినదని నవోదయ విద్యాలయ సమితి వారి నియమ నిబంధనలకు తగిన అర్హతలు కలిగి ఉన్నారని నమ్ముచున్నాను.</u>

<u>గమనిక</u> : పట్టణ ప్రాంతాలలో వున్న జాతీయ సార్వత్రిక పాఠశాల ( NIOS ) లో చదువు చున్న యెడల అభ్యర్థి యొక్క నివాసము, పాఠశాల రికార్డులను పరిశీలించిన తరువాత గ్రామీణ / పట్టణ అభ్యర్థి గా గుర్తింపబడును.

పాఠశాల రికార్డులను పరిశీలించడమైనది. ప్రధానోపాధ్యాయుని సంతకం

సరైనవని ధృవీకరించడమైనది. మరియు కార్యాలయ ముద్ర

**రాష్ట్రాలవారిగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష –2019 జరుగు భాషలు:**

| రాష్ట్రాలు | భాషాలు |
|---|---|
| అండమాన్ & కార్ నికోబార్ | హింది, ఇంగ్లీషు, తమిళ్, ఉర్దూ, బెంగాలి |
| ఆంధ్రప్రదేశ్ | హింది, ఇంగ్లీషు, తెలుగు, మరాఠి, ఉర్దూ,ఒరియా, కన్నడ |
| అరుణాచలం | ఇంగ్లీషు, హింది |
| అస్సాం | ఇంగ్లీషు, హింది, అస్సామి, బోడ, గారో, బెంగాలి, మణిపురి(బెంగాలి స్క్రిప్ట్), మణిపురి (Meitei Mayek) |
| బీహార్ | ఇంగ్లీషు, హింది, ఉర్దూ |
| చండిఘర్ | ఇంగ్లీషు, హింది, పంజాబి |
| చత్తీస్‌ఘడ్ | ఇంగ్లీషు, హింది |
| ఢిల్లీ | ఇంగ్లీషు, హింది |
| గోవా | ఇంగ్లీషు, హింది, మరాఠి, కన్నడ |
| గుజరాత్ | ఇంగ్లీషు, హింది, గుజారత్, మరాఠి |
| హర్యానా | ఇంగ్లీషు, హింది |
| హిమాచల్ ప్రదేశ్ | ఇంగ్లీషు, హింది |
| జమ్ము & కాశ్మీర్ | ఇంగ్లీషు, హింది, ఉర్దూ |
| ఝార్ఖాండ్ | ఇంగ్లీషు, హింది, ఉర్దు, ఒరియా ఝార్ఖండ్ |
| కర్ణాటక | హింది, ఇంగ్లీషు, కన్నడ, తెలుగు, మరాఠి, ఉర్దూ మలయాళం, తమిళ్. |
| కేరళ | హింది, ఇంగ్లీషు, మలయాళం |
| లక్షద్వీపు | హింది, ఇంగ్లీషు, మలయాళం |
| మధ్యప్రదేశ్ | ఇంగ్లీషు, హింది, ఉర్దూ, మరాఠి, గుజరాత్ |
| మహారాష్ట్ర | ఇంగ్లీషు, హింది, కన్నడ, మరాఠి, ఉర్దు, తెలుగు, గుజరాత్ |
| మణిపురి | ఇంగ్లీషు, హింది,మణిపురి(Meitei Mayek), |
| మేఘాలయ | ఇంగ్లీషు, హింది, ఖాసి, గారో, బెంగాలి, అస్సామీ |
| మిజోరం | ఇంగ్లీషు హింది, మిజో |
| నాగలాండ్ | ఇంగ్లీషు హింది |
| ఒరిస్సా | ఇంగ్లీషు హింది, తెలుగు, ఒరిస్సా, ఉర్దూ |
| పుదిచ్చేరి | ఇంగ్లీషు హింది, తెలుగు, మలయాళం, తమిళ్ |
| పంజాబ్ | ఇంగ్లీషు హింది, పంజాబి |
| రాజస్థాన్ | ఇంగ్లీషు హింది |
| సిక్కిం | ఇంగ్లీషు హింది, నేపాలి |
| తెలంగాణ | హింది, ఇంగ్లీష్, తెలుగు, కన్నడ, మరాఠి, ఉర్దూ |
| త్రిపుర | ఇంగ్లీషు, హింది, బెంగాల్ |
| డామన్ డయ్యూ | ఇంగ్లీషు, హింది, గుజారత్ |
| దాదర్ & నగర్ హవేలి | ఇంగ్లీషు,హింది, గుజారత్, మరాఠి |
| ఉత్తర్ ప్రదేశ్ | ఇంగ్లీషు, హింది, ఉర్దూ |
| ఉత్తరాఖాండ్ | ఇంగ్లీషు, హింది, ఉర్దూ |
| వెస్ట్ బెంగాల్ | ఇంగ్లీషు, హింది, బెంగాలి, నేపాలి, ఉర్దూ |

## ప్రధాన లక్షణములు మరియు సాధించిన కార్యములు:

- ➢ గ్రామీణ ప్రతిభావంతమైన 6 నుండి 12 వతరగతి చదివే విద్యార్థులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉన్నత ప్రమాణములతో కూడిన అధునాతన విద్యను అందించుట.
- ➢ ఉత్తమ సాంస్కృతిక మరియు సౌందర్య విలువలను, పర్యావరణ స్పృహను మరియు మూల్యాలను మరియు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ భాషలలో సామర్థ్యమును పెంపొందించుట.
- జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఉన్నత విద్యా కేంద్రముగా తీర్చిదిద్ది అనుభవాలను పంచుకొనుట ద్వారా పాఠశాల విద్య యొక్క నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరుచుట.
- జాతీయ సమైక్యతా, సాహస కృత్యాల స్ఫూర్తి, సామాజిక జీవనము, జీవన నైపుణ్యాలు, ఉద్వేగ్న సమన్వయము మరియు సామాజిక సర్దుబాట్లను పెంపొందించుట
- నవోదయ విద్యాలయ సమితి 2017-18 విద్యా సంవత్సరములో సీ.బీ.ఎస్.ఈ పరీక్షలలో పది మరియు పన్నెండవ తరగతులలో అత్యున్నత ఉత్తీర్ణతా శాతమును సాధించినది.
- పది మరియు పన్నెండవ తరగతులు ఫలితాలు నాణ్యతలో ఉత్తమ స్థిరత్వాన్ని కలిగి ఉన్నాయి.
- కంప్యూటర్ విద్యా కార్యక్రమాలు మరియు స్మార్ట్ క్లాస్ సౌకర్యము కలదు.
- జె.ఇ.ఇ. (అడ్వాన్స్‌డ్) JEE ADVANCED 2018 పరీక్షలో 4360 విద్యార్థులు అర్హత పొందగా ఎన్.ఈ.ఈ.టి–2018 పరీక్షలో 8407 విద్యార్థులు అర్హత పొందారు.
- 2018 లో పన్నెండవ తరగతి తరువాత ఇద్దరు ఉత్తమ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రవేశాలు.
- ఎన్.సీ.సీ. స్కౌట్స్ మరియు గైడ్స్ మరియు ఎన్.ఎస్.ఎస్.
- ఆరోగ్యకరమైన వాతావరణములో విద్యాబోధన.
- ఆటలు మరియు క్రీడలు మరియు యోగాకు ప్రాధాన్యం.
- మైగ్రేషన్ విధానము ద్వారా ఇతర రాష్ట్రాల సాంస్కృతి వైభవాల ఆదాన ప్రదానము.

## రిజర్వేషన్లు

- గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కనీసము 75% సీట్లు కేటాయించడమైనది.
- షెడ్యూల్ కులాలకు షెడ్యూల్ తెగలకు, అంగవైకల్యం కలవారికి భారత ప్రభుత్వ నిబంధనలప్రకారం రిజర్వేషన్ కోటా ఉంటుంది.
- బాలికలకు 33% రిజర్వేషన్ కలదు.